# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.09.12.2024.

## <u>నెల రోజుల వ్యవధిలో 89 మహిళా మిస్సింగ్ కేసులను చేధించిన మిస్సింగ్ కేసుల ప్రత్యేక బృందం.</u>

ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఉన్న మహిళలు / బాలికల (Women &Child) మిస్సింగ్ కేసులను త్వరితగతిన చేదించాలనే సదుద్దేశంతో నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి.ఎస్. గారు అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటి వరకు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని మిస్సింగ్ కేసుల గురించి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ది.10.11.2024 తేదిన నగర పోలీస్ కమిషనర్ గారి పర్యవేక్షణలో డి.సి.పి. గౌతమి షాలి ఐ.పి.ఎస్.గారి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, మహిళా ఎస్సై యు.హైమావతి మరియు సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే.

ఈ నేపథ్యంలో ఈ ప్రత్యేక బృందం వారు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న మిస్సింగ్ కేసులలో ఈ నెల రోజుల వ్యవధిలో **లా & ఆర్డర్** పోలీస్ వారి సమన్వయం తో 89 మహిళా మిస్సింగ్ కేసులను చేధించి వారిని వారి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. అదే విధంగా మిగిలిన కేసులను కూడా సాంకేతిక మరియు ఆధునిక ఆధారాల సహాయంతో త్వరితగతిన దర్యాప్తు చేయడం జరుగుతుంది.

* * *